RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana
శుక్రవారం , 17 - 4 -2026

బాలనగర్‌లో

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సమావేశం

బాలానగర్, ఏప్రిల్ 16(తెలంగాణ వాణి ప్రతినిది)

బాలానగర్ మండలంలోని పెద్దాయపల్లి శివారులోని రైతు వేదికలో గురువారం మండల సభ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ శాఖల చెందిన అధికారులు.. పనుల పురోగతిపై చర్చించారు. మండలంలో రైతు భరోసా రైతు బీమా, సేంద్రీయ వ్యవసాయం, సన్న వడ్ల బోనస్ తదితర అంశాలపై చర్చించారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నుండి.. ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో పౌష్టిక ఆహారం అందిస్తామన్నారు. మండలంలోని 37 గ్రామపంచాయతీలలో గృహ జ్యోతి పథకం కింద ఇప్పటివరకు రూ. 3 మూడు కోట్ల పైన బిల్లులు ప్రభుత్వం విద్యుత్ శాఖకు బిల్లులు చెల్లించిందన్నారు. మండలంలో నాలుగు సబ్ స్టేషన్లు మంజూరు కాగా రెండు సబ్ స్టేషన్లు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో అనిల్ కుమార్ రెడ్డి ఎంపీఓ విజయ కుమారి, పశు వైద్యులు రఘురాం కుమార్, ఏపీఎం తిరుపతయ్య, విద్యుత్ శాఖ ఏఈ చంద్రశేఖర్, వ్యవసాయ అధికారి సుజాత, శిశు సంక్షేమ శాఖ అధికారి రాజా రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు ప్రొటెక్షన్ యాక్ట్ ఎప్పుడు.?

జర్నలిస్టులకు రక్షణ ఏది.?

దాడులు, బెదిరింపులు పెరుగుతున్న వేళ చట్టం కోసం టీజెఎస్ఎస్ డిమాండ్

తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం (టీజెఎస్ఎస్) ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ

హైదరాబాద్ (తెలంగాణ వాణి)

తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, బెదిరింపులు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో "జర్నలిస్ట్ ప్రొటెక్షన్ యాక్ట్" అత్యవసరమని టీజేఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజల కోసం నిత్యం శ్రమించే ఫోర్త్ ఎస్టేట్‌గా పరిగణించే మీడియా ప్రతినిధులకే రక్షణ లేకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు.ఎవరు పడితే వారు దాడులకు దిగుతున్నారన్న ఆందోళన రాజకీయ నాయకులు, కొంతమంది అధికారులు, గల్లీ స్థాయి నాయకులు, వారి అనుచరులు ఇలా ఎవరు పడితే వారు జర్నలిస్టులపై దాడులకు, బెదిరింపులకు దిగుతున్నారని గౌటి రామకృష్ణ విమర్శించారు. వాస్తవాలు రాస్తున్నందుకు, అవినీతి, అక్రమాలు వెలికితీస్తున్నందుకు జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుంటూ తప్పుడు కేసులు నమోదు చేయిస్తున్నా రని ఆరోపించారు.

ఆధారాలు లేకుండా కేసులు, పోలీసుల వైఖరి మారాలి

చాలా సందర్భాల్లో ఎలాంటి ఆధారాలు లేకుండానే జర్నలి స్టులపై కేసులు నమోదు అవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. పోలీసు శాఖ కూడా వాస్తవాలను పరిగణలోకి తీసుకోకుండా ఫిర్యాదు చేశారన్న నేపంతో ముందుగా జర్నలిస్టులపైనే చర్యలు తీసుకుంటోందని విమర్శించారు. కొందరు రాజకీయ నాయ కుల, అధికారుల ఒత్తిడికి పోలీసులు లోనై నిర్దోషులైన జర్నలి స్టులను జైలుకు పంపించడం ఆందోళన కలిగించే విషయం అని అన్నారు.

ఫోర్త్ ఎస్టేట్ విలువ కావాలని తగ్గిస్తున్నారా.?

ప్రజల సమస్యలను, అవినీతి, అక్రమాలను వెలుగులోకి తీసుకు వచ్చే మీడియా విలువను కొందరు తగ్గించే ప్రయత్నం చేస్తున్నా రని గౌటి రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఫోర్త్ ఎస్టేట్‌గా గుర్తింపు పొందిన రంగంలో పనిచేసే జర్నలిస్టులకే రక్షణ లేకుంటే ప్రజాస్వామ్య వ్యవస్థపై నమ్మకం దెబ్బతిం టుందని హెచ్చరించారు. అందుకోసమేజర్నలిస్ట్ ప్రొటెక్షన్ యాక్ట్ అత్య వసరం అన్నారు.జర్నలిస్టులపై దాడులు, బెదిరిం పులు అరికట్టాలంటే ప్రత్యేక చట్టం అవసరమని గౌటి రామ కృష్ణ స్పష్టం చేశారు. జర్నలిస్ట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమల్లోకి వస్తేనే

మీడియా ప్రతినిధులు భయంలేకుండా పని చేయగలరని అన్నారు. ఈ చట్టం ద్వారా దాడులకు, బెదిరింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా నిబంధనలు ఉండా లని ఆయన డిమాండ్ చేశారు.

అందరూ ఏకతాటిపైకి రావాలి

జర్నలిస్టులు సంఘాలకు అతీతంగా ప్రతి జర్న లిస్టు, ప్రతి సంఘ నాయ కుడు ఒకే వేదికపైకి రావాలని గౌటి రామకృష్ణ పిలుపునిచ్చారు. జర్నలిస్ట్ ప్రొటెక్షన్ యాక్ట్ సాధన కోసం సమిష్టిగా పోరాడి తేనే ఫలితం సాధ్యమ వుతుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జర్నలిస్టుల రక్షణ కోసం చట్టం తీసుకురాకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జర్నలిస్టుల భద్రత కోసం పోరాటం ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగదని గౌటి రామకృష్ణ స్పష్టం చేశారు.

తెలంగాణ సమాజానికి తేజస్విని సూర్య క్షమాపణ చెప్పాలి

బిఆర్ఎస్ నాయకురాలు భట్టు మంజుల

పాల్వంచ (తెలంగాణ వాణి)

తెలంగాణపై కర్ణాటక ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై బిఆర్ఎస్ పార్టీ పాల్వంచ పట్టణ మహిళా అధ్య క్షురాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర విభజన ను భారతదేదేశం పాకి స్తాన్ విభజన తో పోల్చడంచూస్తుంటే తెలంగాణ ఏర్పాటు బిజెపి పార్టీలో కొద్దిమంది నాయకులకు ఇష్టం లేన ట్టుగా తెలుస్తుందన్నారు. ప్రధాన మంత్రి కూడా గతంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ఎన్నోసార్లు వ్యతిరేకించారని, యధా రాజా తథా ప్రజా అన్నట్టు ఆ పార్టీ నాయకులు కూడా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వ్యతిరేకిస్తూ మాట్లాడడం చాలా దారుణమన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం ఎంతో మంది మేధావులు, విద్యార్థులు, ఉద్యోగస్తులు సకల జనులు చేసిన పోరాటం వీరికి కనిపించకుండా పోవడం బాధాకరమని, తెలంగాణ ప్రజల ఆత్మ బలిదానాలు బిజేపీ నాయ కులకు కనిపించటం లేదా అని సూటిగా ప్రశ్నించారు. తేజస్విని సూర్య వ్యాఖలపై బిజెపి వివరణ ఇవ్వాలన్న ఆమె తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసినందుకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్